Charles Weston School Coombs P&C Association

# ప్రశ్నలు మరియు జవాబులు

## P&C అంటే ఏమిటి?

చాలా పాఠశాలలో వాటి సంఘాలకు తమ అభిప్రాయాలను వెలిబుచ్చడానికి ఒక తల్లిదండ్రుల సమూహము ఉంటుంది.

చార్లెస్ వెస్టన్ పాఠశాలలో ఈ సమూహాన్ని పి&సి అసోసియేషన్ అంటారు. అంటే పేరెంట్స్ మరియు సిటిజన్స్ అన్న మాట. ఈ పాఠశాల విషయాలు చర్చించడానికి మేము తల్లిదండ్రులతో సమావేశాలను జరుపుతుంటాము.

## P&C లో సభ్యులెవరు?

చార్లెస్ వెస్టన్ పాఠశాలకు సంబందించిన తల్లిదండ్రులు మరియు సంరక్షకులు యాంత్రికంగా ఇందులో సభ్యులౌతారు.

## P&C కార్యవర్గంలో ఎవరుంటారు?

P&C కార్యవర్గంలో ఈ సమూహానికి సహకరించే తల్లిదండ్రులు లేదా సంరక్షకుల స్వచ్చంద సేవకులు ఉంటారు. తల్లిదండ్రులు మరియు సంరక్షకులు కార్యవర్గ పదవులకు వారికి వారే నియమించుకొని లేదా ఎన్నిక కాబడి 12 నెలలు కొనసాగుతారు. కార్యవర్గంలోని పదవులు:

| ప్రధానమైనవి | ఐచ్చికమైనవి |
|---|---|
| అధ్యక్షుడు (రాలు) | సాధారణ కార్యవర్గ సభ్యులు |
| ఉపాధ్యక్షుడు (రాలు) | వార్తా ప్రసార అధికారి |
| కార్యదర్శి | సలహా సంప్రదింపుల అధికారి |
| కోశాధికారి | విరాళాల (ఫండ్ రైసింగ్) సమన్వయకర్త |
| ప్రజాసంబంధ అధికారి | |

## P&C సమావేశాలు ఎప్పుడుంటాయి?

ప్రతీ టర్మ్ మూడవ మరియు ఎనిమిదవ వారము మంగళవారము మేము సమావేశం జరుపుతుంటాము.

ఈ సమావేశాల వివరాలు బడి వార్తా లేఖలోను మరియు P&C ఫేస్బుక్ పేజీలోనూ ప్రచురించబడతాయి. తల్లిదండ్రులు లేదా సంరక్షకులెవరైనా ఈ సమావేశాలకు రావచ్చు.

ఈ సమావేశాలలో పాఠశాలకు సంబందించిన కార్యకలాపాలు మరియు పలు కార్యక్రమాలపై చర్చించి ఎలా తోడ్పడాలో నిర్ణయాలు చేస్తుంటాము.

సమావేశాలు సాయంత్రం 7 గంటలకు కమ్యూనిటీ గదిలో గానీ దృశ్య మాధ్యమంలో గానీ మొదలౌతుంటాయి.

మా ఫేస్బుక్ లంకెను ఇక్కడ చూడవచ్చు:
**@CWSCParents**

## P&C పాత్ర ఏమిటి?

తల్లిదండ్రులు మరియు సంరక్షకులను పాఠశాలకు సంబందించిన సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవడానికి P&C సహాయం చేస్తుంది. పాఠశాల అభివృద్ధి మరియు విద్యార్థుల సంక్షేమం కొరకు ఆర్థిక విరాళాలను సమకూర్చుకునే కొన్ని కార్యక్రమాలను మేము నిర్వహిస్తూ ఉంటాము.

మేము దుస్తుల పూల్ ని నిర్వహించడంలో బాధ్యత వహిస్తాము.

## P&C కి పాఠశాల నిర్వహణ మండలికి తేడా ఏమిటి?

ప్రతీ ACT ప్రభుత్వ పాఠశాలకు ఒక నిర్వహణ మండలి ఉంది. ఈ మండలిలో తల్లిదండ్రులు, సంరక్షకులు, సిబ్బంది మరియు విద్యార్థులు భాగస్వాములుగా పాఠశాల యొక్క క్రియాశీలక నిర్ణయాలలో పాల్గొంటారు. ముఖ్యంగా ఈ మండలి పాఠశాల ప్రణాలికా తయారీలో ప్రముఖ పాత్ర వహిస్తుంది.

పాఠశాల నిర్వహణ మండలి సంవత్సరానికి కనీసం నాలుగు సార్లు సమావేశమౌతుంది మరియు కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడతారు. ఎన్నుకోబడిన సభ్యులు కనీసం 12 నెలలపాటు పని చేస్తారు. కానీ వారి కాలపరిమితి 24 నెలల కంటే మించకూడదు.

P&C విద్యా మండలితో భాగస్వామ్యులుగా పనిచేస్తారు. అవసరమైనపుడు కొన్ని విషయాలు విద్యామండలి పరిశీలనకు పంపిస్తారు.

## దుస్తుల పూల్ అంటే ఏమిటి?

ఇదివరకే ఉపయోగించిన బడి యూని ఫారంలు కొనడానికి కుటుంబాలకు చక్కని అవకాశం. తల్లిదండ్రులు మరియు సంరక్షకుల ఇక్కడికి వచ్చి యూనిఫారం చూసుకొని తక్కువ ధరలకు కొనుక్కోవడానికి అనువుగా మేము క్రమంగా ఈ దుస్తుల అమ్మకాలను నిర్వహిస్తూ ఉంటాము.

ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు బడి యూనిఫారం కొనుక్కోవడానికి P&C సంతోషంగా సహాయం చేస్తుంది.

## ఉపయోగించిన బడి యూనిఫారం నేనెప్పుడు కొనగలను?

ప్రతీ టర్మ్ బడిలో దుస్తుల పూల్ ని తెరచి ఉంచుతాము. దుస్తుల అమ్మకం తేదీ మరియు సమయం వివరాలు బడి వార్తా లేఖలోను మరియు P&C ఫేస్బుక్ పేజీలోనూ ప్రచురించబడతాయి

## దుస్తుల పూల్ కి నేను విరాళం ఇవ్వవచ్చా?

మేము దుస్తుల పూల్ కి మంచి వినియోగించిన నాణ్యమైన దుస్తులు విరాళంగా ఇవ్వడానికి అందరు తల్లిదండ్రులు మరియు సంరక్షకులకూ ప్రోత్సహిస్తాము. మీరు P&C కి మరియు పాఠశాలకు ముఖ్యంగా మూలధనాన్ని పెంచడంలో సహాయం చేసినవారౌతారు.

మీరివ్వాలనుకున్న దుస్తులు పాఠశాల కార్యాలయం వద్ద విడిచిపెట్టవచ్చు.

## P&C ఇంకా ఏం చేస్తుంది?

సంఘ కార్యకలాపాలలో పాల్గొనడానికి ఆర్థిక విరాళాలు సేకరించడానికి క్రొత్త ఆలోచనలను మేము స్వాగతిస్తాము. మేము విద్యార్థులు మరియు కుటుంబాల కోసం కొన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటాము. గతంలో నిర్వహించిన కార్యకలాపాలు:

- స్కూల్ డిస్కో
- క్రొత్త తల్లిదండ్రులకు స్వాగత బహుమతులు
- ఉపాధ్యాయులకు ధన్యవాద బహుమతులు
- స్వాగత విహార యాత్రలు మరియు ఎన్నికల BBQ
- ట్రివియా నైట్
- మదర్స్ & ఫాదర్స్ డే అల్పాహారాలు మరియు బహుమతుల దుకాణాలు
- కమ్యూనిటీ కేరోల్స్ వద్ద కుకీ అలంకరణ మరియు బహుమతి దుకాణం
- పొరుగువారి దినము (Neighbour Day)
- విరాళాల సేకరణ కోసం విద్యార్థి పార్లమెంటుతో పనిచేయడం

## నేను స్వచ్ఛంద సేవ ఎలా చేయగలను?

మీరు చాలా విధాలుగా మా పాఠశాలకు స్వచ్ఛంద సహాయం చేయవచ్చు. కొంతమంది చేసేవి:

- దుస్తుల పూల్ కోసం యూనిఫారములు ఉతికి సరి చేసి పెడతారు
- విరాళాలు సమకూర్చడానికి వంటలు చేయడం
- కమ్యునిటీ BBQ లకు వంటలు చేయడం
- పలు కార్యక్రమాలలో ఆహార పదార్థాలు వడ్డించడం
- కార్యక్రమాలను నిర్వహించడం

## నేను P&C కార్యక్రమాలలో ఎలా పాల్గొనగలను?

మీరు చాలా విధాలుగా పాల్గొనవచ్చును:

- సమావేశాలకు రావచ్చు
- మా కార్యక్రమాలకు మద్దతునీయడం
- విరాళాలు సమకూర్చడానికి మీ ఆలోచనలు మాతో పంచుకోవడం
- స్వచ్ఛంద సహాయం చేయడం

## P&C ని ఎలా సంప్రదించాలి?

మీ ఆలోచనలు, అభిప్రాయాలు వినడానికి మేము చాలా ఆసక్తిగా ఉన్నాము. మా సమావేశాలకు మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నాము – అందరూ ఆహ్వానితులే.

P&C ని మీరు ఈమెయిలు ద్వారా సంప్రదించవచ్చు: **charleswestonparents@gmail.com**

## నాకు సమస్య లేక ఆందోళన ఉంది – ఎవరిని సంప్రదించాలి?

సమస్య లేక ఆందోళన P&C గురించి అయితే మీరు ఈమెయిలు పంపవచ్చు లేదా సమావేశంలో చెప్పవచ్చు.

బడి యొక్క విధానాలు లేక పథకాల గురించి అయితే పాఠశాల విద్యా మండలిని లేక ప్రధానోపాధ్యాయుడిని ఈమెయిలు ద్వారా సంప్రదించవచ్చు: **charlesweston@ed.act.edu.au**

మీ పిల్లల గురించి అయితే, వారి తరగతి ఉపాధ్యాయుడిని లేక ఉపాధ్యాయరాలుని ఇక్కడ ఉదహరించిన విధంగా ఈమెయిలు ద్వారా సంప్రదించవచ్చు: **firstname.lastname@ed.act.edu.au**

ఈమెయిలు జవాబుకై 48 గంటల సమయం పడుతుంది.

**చార్లెస్ వెస్టన్ బడి సంఘంలో చాలా మంది కుటుంబాలను మరియు ఇతర సంబంధాలను పెంచుకోవడానికి P&C ఒక గొప్ప మార్గము.**

## అత్యవసర విచారణలు

**అత్యవసర విచారణ కొరకు పాఠశాల కార్యాలయాన్ని ఈ దూరవాణి ద్వారా సంప్రదించవచ్చు: 02 6142 0404**

ACT Government
Education